# బతుకమ్మ

23 జూన్ 2024

## లోపలి కమ్మల్లో..




7 ▸ నయా మోల్



కవర్ స్టోరీ

**మాయదారి వాయిదా!**

చేయాల్సిన పనిని వాయిదా వేయడమే సమస్య. అది ఓ బిల్లు కట్టడం కావచ్చు, పాఠం చదవడం కావచ్చు, వ్యక్తుల్ని కలవడం కావచ్చు. వాయిదా వేయడం వల్ల ఓ పని మాయమైపోదు అని అందరికీ తెలుసు. కానీ ఓ పనిని రకరకాల కారణాలతో వాయిదా వేస్తారు.

8



14 ▸ చలువరాతి తివాచీ...

16 ▸ కథ..

24 ▸ జాయ సేనాపతి..

కార్‌వాన్ కబుర్లు

31




ఆత్మీయ వాక్యం

## నవ గ్రహ ప్రభుత్వం!



జీవితంలో ప్రతి వ్యక్తీ అన్నీ ఉన్నా ఏదో కొరతతో బాధపడుతూంటారు. కొందరు సకల సౌభాగ్యాలున్నా కీర్తి దాహంతో బాధపడుతూంటారు. కొందరు కీర్తి, డబ్బూ అన్నీ సమకూరినా సంసార జీవితంలో మనశ్శాంతి లేక బాధపడుతూంటారు... మొత్తానికి నేను సుఖంగా ఉన్నాను అని తృప్తితో చెప్పేవాళ్ళు అరుదు!

ఈ విషయంగా నలభై ఏళ్ళ క్రితం కీర్తిశేషులు శ్రీ. ఎన్. ఎస్. కృష్ణన్‌గారు ''నల్లతంబి'' అనే పిక్చర్ షూటింగ్ విరామంలో ఒక జోక్ చెప్పారు– ''అమ్మా మీరెవర్నయినా తెలిసినవాళ్ళను 'ఏమండీ బాగున్నారా!' అని అడగండి! 'ఆ! ఏ బాగోలెండి! ఈరోజు ఇంట్లో బాగాలేదు' అంటారు.

''అలాగా? మీ భార్య బాగున్నారా.''

''ఆ! ఏం భార్యోలెండి! దానికి ఆరోగ్యం బాగాలేదు. ఆర్థరైటీస్‌తో అవస్థపడుతోంది!''

''మరి పిల్లలు?''

''ఆ ఏం పిల్లలో లెండి! పరీక్షల సమయానికి జ్వరాలూ, జలుబులూ!''

''అయ్యో పాపం? ఇంతకీ మీ బిజినెస్ ఎలా ఉంది?''

''ఆ! ఏం బిజినెసో లెండి! ఒకే నష్టం''...

ఇదీ వరస! ఒక్క ప్రశ్నకయినా సంతోషకరమైన సమాధానం లేదుగదా!'' అంటూ చెప్పి అందర్నీ నవ్వించాడా మహానుభావుడు.

దీనికంతా కారణం తృప్తి లేకపోవడమే! అదే కొరతలకు కారణం! తృప్తి లేకుండా కొరతలతో బాధపడుతుండడాన్నే పూర్వ ప్రారబ్ధం అనాలి. అందరూ అలా తృప్తితో జీవించే శక్తిగలవారైతే కర్మానుభవం అనే దానికి స్థానమే లేదు– పూర్వ కర్మలను అనుభవింపజేసే నవగ్రహాలకు పనేలేదు! కర్మానుభవం అన్నది అతి బలీయమైనది! శివుడంతటి వాడే తప్పించుకోలేకపోయాడంటారు పెద్దలు! ముఖ్యంగా అన్ని గవర్నమెంట్స్‌నీ మించింది ''ప్లానిటరీ గవర్నమెంట్!'' కింద ఉండే వాళ్ళని అందలం ఎక్కించగలవు. అందలాన ఉండేవాళ్ళని కిందికి దించిపారేయగలవు గ్రహాలు!

**• అత్తగారి కథలు**
భానుమతీ రామకృష్ణ రచన నుంచి


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com